# కౌమార గర్భధారణపై జాగృతి





**బాలికల భవిష్యత్తు కోసం సమగ్ర చర్యలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 26.** :బాలికల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తు పరిరక్షణ లక్ష్యంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్య క్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్ 1098, సఖి వన్ స్టాప్ సెంటర్ సంయు క్తంగా నగరంలోని ఏఎస్ రాజా మహిళా కళాశా లలో విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు."కౌమార గర్భధారణ నివారిద్దాం బాలికల భవిష్యత్తును కాపాడ దాం" అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు కీలక అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.జిల్లా బాలల సంరక్షణ అధికారి కే. హరికృష్ణ మాట్లాడుతూ, బాలికల రక్షణ సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. బాలికలు చైతన్యవంతులుగా మారి తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు సమాజంలో మార్పుకు దోహదపడాలని పిలుపునిచ్చారు. బాలికల భద్రత, ఆరోగ్య హక్కుల ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

ప్రొటెక్షన్ ఆఫీసర్ డి. చంద్రశేఖర్, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ జి. శరణ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించా లని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యలను వివరించి, ఇటు వంటి ఘటనలను అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని తెలిపారు.కౌమార దశలో శారీరక మార్పులు, లైంగిక ఆరోగ్యం, గర్భధార ణ వంటి అంశాలపై సరైన అవగాహన అవసర మని నిపుణులు సూచించారు. బాలికలు ఉన్నత విద్యను కొనసాగిస్తూ, ప్రభుత్వ వృత్తి విద్యా అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ప్రోత్సహించారు. గ్రామ స్థాయిలో బాల పంచా యతీలు, గ్రామ సభల ద్వారా బాలికల సమ స్యలపై చర్చలు జరిపి సామాజిక మార్పు తీసు కురావాలని పిలుపునిచ్చారు.చైల్డ్ లైన్ ప్రతినిధి పి. అంబేద్కర్ విద్యార్థినులకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలు, కేసుల గుర్తింపు విధానం, అలాగే 100, 181, 112 వంటి అత్యవసర సేవలపై అవ గాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కాసు, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ మాధురి, చైల్డ్ లైన్ ప్రతినిధులు, అధ్యాపకులు మరియు విద్యా ర్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఎల్ నినో కారణంగా పంటలపై ప్రతికూల ప్రభావం ఉంటుంది.

✸ మెట్రోలజిస్ట్ డాక్టర్ ఎస్. వి. జె.కుమార్.






**చింతపల్లి పెన్ పవర్ మార్చి 26.** ఎల్-నినో కారణంగా గిరి ప్రాంత పంటలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని విశాఖపట్నం సైక్లోన్ వార్నింగ్ సెంటర్ మెట్రాలజిస్ట్ డాక్టర్ ఎస్ వి జె కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఆర్ ఏ ఆర్ ఎస్ లో గిరి ప్రాంత పంటలపై ఎల్ నినో ప్రభావం ముందస్తు చర్యలపై రైతులకు ఐఎండి జీకే ఎం ఎస్ పథకం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడిఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మెట్రోలజిస్ట్ డాక్టర్ ఎస్ వి జె కుమార్ మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా వర్షపాతం తగ్గడం ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల గిరి ప్రాంత పంటలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు మాట్లాడుతూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై గిరి రైతులకు సూచనలు చేశారు. శాస్త్రవేత్త బి ఎన్ సందీప్ నాయక్ (అగ్రోణమి) మాట్లాడుతూ నీటి నిర్వహణ మరియు మట్టి సంరక్షణపై తీసుకోవలసిన చర్యలను వివరించారు. తక్కువ కాలంలో పండే మరియు తక్కువ నీటిలో పెరిగే పంటలను ఎంచుకోవాలని. మల్టీ క్రాఫింగ్ రైన్ వాటర్ ద్వారా సాగు విధానం వంటి పద్ధతులను అనుసరించాలని రైతులకు తెలియజేశారు. ప్రభుత్వ కంటిన్యూజెన్సీ ప్లాన్లను పాటించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు వంగసార మరియు లంబసింగి గ్రామాల రైతులు పాల్గొన్నారు.ం

## ఆకస్మిక తనిఖీతో మధ్యాహ్న భోజనంపై ఎమ్మెల్యే దృష్టి





**విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసిన వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, మార్చి 26** :జీవీఎంసీ 33వ వార్డు పరిధిలోని ఎం.జీ.ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని దక్షిణ నియోజ కవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఆయన, పిల్లలతో కలిసి భోజనం రుచి చూశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భో జన పథకం కింద అందిస్తున్న ఆహారం పౌష్టి కంగా ఉందా అనే అంశాన్ని ప్రత్యేకంగా పరిశీ లించారు. అలాగే పాఠశాల పరిసరాల పరిశు భ్రత, ముఖ్యంగా టాయిలెట్ల నిర్వహణపై దృష్టి సారించారు.విద్యార్థులతో నేరుగా ముచ్చటించి న ఎమ్మెల్యే, భోజన వసతులు, రోజువారీ సమ స్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠ శాల సిబ్బందితో కూడా మాట్లాడి, స్కూల్ నిర్వ హణలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మ ధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోందని, కూటమి ప్రభుత్వం పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జనసేన ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ వసంత లక్ష్మి, జనసేన వార్డు అధ్య క్షులు రాజు, సీనియర్ నాయకులు చక్రవర్తి, స త్యనారాయణ, ఆళ్ల శ్రీనివాస్, ప్రభాకర్, వెంకట అప్పారావు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, మండల విద్యా అధికారి, స్కూల్ సిబ్బంది, అక్ష యపాత్ర నిర్వాహకులు, జనసేన పార్టీ నాయ కులు శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన పార్క్ నిర్మాణానికి చర్యలు



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 26** మహా విశాఖ నగర పాలక సంస్థ 64 వ వార్డ్ యాత పాలెం గ్రామానికి 1 ఎకరా స్థలంలో ఏ పి ఐ ఐ సి సహకారంతో అధునాతన పార్కు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్న గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు అభినందించారు . గాజువాక నియోజకవర్గం, 64 వ వార్డ్ పరిధి, యాతపాలెం గ్రామస్థుల విన్నపము మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు గ్రామానికి అనుకోని ఉన్న పార్కు స్థలాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని ఆనుకొని చిన్న తరహా పరిశ్రమలు ఉన్నాయని, ఈ పరిశ్రమలన్నీ ఏ పి ఐ ఐ సి వారి ఆధ్వర్యంలో నడుస్తున్నాయని, కానీ వీటి నుండి వచ్చే కాలుష్యం, భారీ వాహనాల వలన వచ్చే దుమ్ముధూళి వలన యాతపాలెం, చుట్టు పక్కల ఉన్న ప్రాంతాలు, గ్రామస్తులందరూ సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ కాలుష్యాన్ని కొంత అరికట్టడానికి గ్రామాన్ని అనుకొని ఉన్న 1 ఎకరా స్థలంలో చెట్లను నాటి గ్రామస్తులకు అందుబాటులో ఉండేలా పార్కుగా అభివృద్ధి చేయాలని, దీనికి ఞూ××జ ఏపీఐఐసి వారు ప్రత్యేక నిధుల నుండి అందించాలని, వారికి రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డిపార్ట్మెంట్ నుండి పూర్తి సహకారం అందిస్తామని, గాజువాక ఎం ఎల్ ఏ పల్లా శ్రీనివాసరావు ఏ పి ఐ ఐ సి అధికారులతో మాట్లాడి ఆధునిక పార్కు గా అభివృద్ధి చేయమని కోరారని, దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరలోనే గ్రామస్తులకు ఉపయోగపడేలా ఆ స్థలాన్ని తమ నిధులతో ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 64వ వార్డ్ అధ్యక్షుడు కోవిరి హరికృష్ణ, ప్రధానకార్యదర్శి కదిరి పోలరాజు, తెలుగుయువత అధికార ప్రతినిధి ఒడిసెల మహేష్, సీనియర్ నాయకులు సంపంగి శ్రీధర్, నెల్లి శ్రీను, సంపంగి అప్పల స్వామి, పితాని శ్రీకాంత్, పితాని చింతాలు, అప్పలరాజు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## బళ్లారివిశాఖ అభివృద్ధి అనుభవాల మార్పిడి

✸ బి.యు.డి.ఎ, వి.ఎం.ఆర్డి.ఏ కీలక భేటీ



**విశాఖ దక్షిణం పెన్ పవర్, మార్చి 26:** కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి అర్బన్ డెవల ప్మెంట్ అథారిటీ బియుడిఎప్రతినిధి బృందం విశాఖపట్నంలో వీఎంఆర్‌డీఏ అధికారులతో సమావేశమైంది. బియుడిఏ చైర్మన్ ఆంజనే యులు నాయక త్వంలో వచ్చిన బృందం, వీఎంఆర్‌డీఏ చైర్మన్ శ్రీ ఎం.వి. ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిష నర్ ఎన్. తేజ్ భరత్, ను మర్యాదపూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా విశాఖపట్నం మెట్రో పాలిటన్ రీజియన్ వి. యం.ఆర్ పరిధిలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై వీఎంఆర్‌డీఏ అధికా రులు సమగ్ర వివరణ ఇ చ్చారు. అన్ని నియో జకవర్గాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రాధాన్య ప్రాజెక్టులకు నిధు ల కేటాయింపు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించే చర్యలు, సాహస క్రీడల ప్రోత్సాహం వంటి అంశాలను వివరిం చారు,నగరంలో పార్కులు, మ్యూజియంల నిర్వహణ, పచ్చద నం పెంపొందించే కార్య క్రమాలు, సమగ్ర పట్టణ ప్రణాళికపై తీసుకుం టున్న చర్యలను కూడా తెలియజేశారు. ఈ అనుభవాలు ఇతర నగరా ల అభివృద్ధికి మార్గదర్శకంగా ఉంటాయని బియుడిఏ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో బళ్లారి మేయర్ గెడ్డప్ప, బియుడిఏ సభ్యులు రంజిత్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం బియుడిఏ చైర్మన్ ఆంజనేయులను వీఎంఆ ర్‌డీఏ చైర్మన్ మరియు మెట్రోపాలిటన్ కమి షనర్ ఘనంగా సత్కరించారు.

ఈ భేటీలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్య దర్శి మురళీకృష్ణ, ముఖ్య ప్రణాళికాధి కారిణి శ్రీమతి శిల్పా, ముఖ్య గణాంకాధికారి హరిప్రసా ద్, ప్లానింగ్ అధికారులు మౌనిక, కిషోర్ తదిత రులు హాజరయ్యారు.

## సీలేరు పోలీస్ స్టేషన్‌పై ఓఎస్డీ ఆకస్మిక తనిఖీ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్ , మార్చి 26:** ఆంధ్రఒడిశా సరిహద్దులోని సీలేరు పోలీస్ స్టేషన్‌ను రంపచోడవరం ఓఎస్డీ పంకజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. స్టేషన్‌లో విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడిన ఆయన, గ్రామంలో శాంతిభద్రతలు కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై యాసీన్ మాట్లాడుతూ, వాహనాలపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, రికార్డు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా చైతన్యం తీసుకురావాలని సూచించారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి, శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని అధికారులు ఆదేశించారు.

# సర్పంచ్ లను సన్మానించిన జెడ్పీ చైర్ పర్సన్

గ్రామల ప్రగతిబాటలో పంచాయతీ సర్పంచ్లు కీలకం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 26.** గత ఐదేళ్లలో గ్రామ ప్రగతికి చేసిన కృషిని ఇక్కడితోనే ఆపేయకుండా జీవితాంతం కొనసాగించాలని పదవులకు, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఆరబీరు సుభద్ర పిలుపునిచ్చారు. ముంచంగిపుట్టు మండలంలో 23 గ్రామపంచాయతీ సర్పంచులను దాసరిపుట్టులోని తన క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు. ఏప్రిల్ 4 తేదీతో వారి పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో పల్లె ప్రగతి రథసారథులు సర్పంచులకు సత్కారం పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా చైర్ పర్సన్ సుభద్ర మాట్లాడుతూ.. ప్రతి గ్రామాభివృద్ధిలో సర్పంచులు అందించిన కృషిని కొనియాడారు. పార్టీలు కచ్చితంగా రాజకీయాల కతీతంగా మండల అభివృద్ధిలో తనకు ప్రతి ఒక్కరు ఓ అన్నగా తమ్ముడుగా చెల్లిగా అక్కగా నిలబడ్డారని పేర్కొన్నారు. ఎక్కడా లేని విధంగా ముంచంగిపుట్టు ప్రతి గ్రామంలోనూ తమ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా రాజకీయాలకతీతంగా పనిచేసిన సందర్భాలను చూడగలిగాను ఆమె అన్నారు. భగవంతుడు రూపంలో జగన్మోహన్ రెడ్డి తనకు రాజకీయంగా సేవ చేసే భాగ్యాన్ని అందించారని దానిని శక్తివంచన లేకుండా మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి నిధులు కేటాయించి పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధికి కృషి చేసేందుకు ప్రతి సర్పంచ్లు ఎంతో సహాయ సహకారం అందించారన్నారు. సర్పంచులతో తాను ఎప్పుడూ సోదర భావంతోనే మెలిగాను తప్ప రాజకీయ కోణంలో ఎప్పుడూ చూడలేదని తన శక్తి మేరకు ఆ సర్పంచ్ కోరిన కోరకపోయినా అభివృద్ధి చేయడానికి ప్రయత్నించానన్నారు. సర్పంచులు కూడా తమ గ్రామం




అభివృద్ధి చెందాలని ఎమ్మార్వో వచ్చిన ఎమ్మెల్యే వచ్చిన జడ్పీ చైర్పర్సన్ వచ్చిన ఏ ప్రజా ప్రతినిధి అధికారి ఎవరు వచ్చినా అన్ని పనులు మానుకొని వారి చుట్టూ తిరిగిన పరిస్థితులు చూసానుఅని ఆమె అన్నారు. గ్రామాభివృద్ధిలో ఈ ఐదేళ్లు మాత్రమే సేవలందిస్తే సరిపోదని రాజకీయాల్లో ఉన్న లేకపోయినా గ్రామాభివృద్ధికి మాత్రం ఖచ్చితంగా సేవలు అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పద్మారెడ్డి, జగబంధు, సర్పంచులు జర్రెల నొబీనా, జనం నోయినా, నాయకం భాగ్యవతి, గల్లెల పూలమెత్తి, మట్టం బంగారమ్మ, డంగాయతి పోర్తిమ, కిల్లో రాజమ్మ, కిముడు వసంత, మట్టం ముక్తమ్మ, సీసా పార్వతి, కిరసాని మిల్కీ, వంతాల రత్న, సిరగం నర్సింగరావు, వెంగడ రమేష్, మండి బాబురావు దొర నీలకంతం పాండురంగస్వామి వంతల గంగాధర్ వండెబు లక్ష్మణ్ సీసా సుభాష్ చంద్ర కొర్ర త్రినాథ్ కోడా శివశంకర్ వంతాల ధనియా పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి-బలమైన శక్తిగా ఎదగాలి

- గ్రామ గ్రామాన జనసేన బలోపేతానికి ఐక్యంగా కృషి
- రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,మార్చి 26:** గ్రామ గ్రామాన జనసేన పార్టీ బలమైన శక్తిగా ఎదగాలంటే కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా. వంపూరు గంగులయ్య పిలుపునిచ్చారు. బుధవారం పాడేరు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదులో చురుకైన పాత్ర పోషించిన సాధకులను ఈ సందర్భంగా అభినందించారు. పార్టీ నిర్మాణంలో ప్రతి కార్యకర్త కీలక బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వంతల సుబ్బారావు, సీదరి రామ్మూర్తి పార్టీలో చేరికతో కొత్త ఉత్సాహం నెలకొందని పేర్కొన్నారు. నాయకులు తమ తమ మండలాలు, గ్రామాలకు పరిమితం కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం కట్టుబడి పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. డబ్బు, పదవులు ఆశించకుండా సమాజ మార్పు కోసం ఆయన చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గిరిజనుల అభివృద్ధికి ఆయన చూపుతున్న చొరవ, కేటాయిస్తున్న నిధులు పార్టీకి బలమైన ఆధారమని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో జనసేన గెలుపు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని, అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా పాడేరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయం కోసం వ్యూహరచన చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు గొర్లె వీర వెంకట్, మండల అధ్యక్షులు నండోలి మురళీకృష్ణ, మాసాడి భీమన్న, ఐటీ ఇన్‌చార్జి సాలేబు అశోక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చుక్కవలస తెలుగుదేశం సీనియర్ నాయకులు శనపతి సత్యన్నారాయణకు ఘన సన్మానం..




**చీపురుపల్లి నియోజకవర్గం పెన్ పవర్ మార్చి 26..** చీపురుపల్లి నియోజకవర్గం లోని గరివిడి మండలం చుక్క వలస మండల ప్రజాపరిషత్ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో చుక్క వలస తెలుగుదేశం సీనియర్ నాయకులు శనపతి సత్యన్నారాయణను స్కూల్ ఉపాధ్యాయులు మరియు పూర్వ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు స్కూలకు చేసిన సేవలకు గాను ఘనంగా సన్మానించారు. స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్కూల్లో ఏ కార్యక్రమం ఉన్న ముందుండి నడిపిస్తున్న సత్యనారాయణ ను ఎప్పటికీ మరువలేమని ఆయన సేవలు గాను చిరుకానుకగా ఈ సన్మానం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎప్పటికీ మా సహాయ సహకారాలు మీకు తప్పకుండా ఉంటాయని ఆయన తెలియజేశారు.

## పశుపక్ష్యాదుల పరిరక్షణ కోసం కృషి చేయాలి




- వన్యప్రాణుల పరిరక్షణ మన బాధ్యత
- వేసవి లో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలి.
- మన ఇంటి పిచ్చుకలకు మనమే గూళ్ళు ఏర్పాటు చేయాలి
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ

**విశాఖ మార్చ్ 26(పెన్ పవర్):** పశుపక్ష్యాదుల పరిరక్షణ కోసం కృషి చేయాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఏలూరు జిల్లా శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హెచ్ ఎమ్ గారపాటి ప్రకాశరావు అధ్యక్షతన, ఎన్ జిసి ఆంధ్రప్రదేశ్ విభాగం జిల్లా సమన్వయ కర్త స్వర్ణ వెంకటేశ్వరరావు నేతృత్వంలో ప్రకృతి కార్యశాల నిర్వహించారు. ఇందు లో భాగంగా గ్రీన్ క్లైమేట్ రత్నం విద్యార్థులకూ, అధ్యాపకులకూ పశుపక్ష్యాదులు కోసం నీరు ఆహారం ఏర్పాటు కోసం ఫీల్డర్స్ తయారీ, పిచ్చుకల కోసం గూళ్ళు తయారీ మీద శిక్షణ ఇచ్చిన అనంతరం మాట్లాడారు. వేసవి తాపం పెరగడం తో ప్రభుత్వం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నది, మరి పశుపక్ష్యాదులు కోసం మనమే నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు. ఇందుకుగాను నేషనల్ గ్రీన్ కోర్ ఎపి విభాగం విద్యార్దులకు అవగాహన కల్పించడం జరుగుతోంది అన్నారు. వన్యప్రాణుల పరిరక్షణ మన బాధ్యత అని వేసవి లో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు. ఏ జీవికూడా అంతరించరాదని, అంతరిస్తె మానవాళి మీద దాని దుష్ప్రభావం పడుతుంది అన్నారు. మన ఇంటి పిచ్చుకలకు మనమే గూళ్ళు ఏర్పాటు చేసి కాపాడుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎపి ఎన్ జి సి జిల్లా సమన్వయ కర్త స్వర్ణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి కార్యశాల లో ఆవశ్యకత వివరించారు. విద్యార్థులు ఈసంవత్సరం ఆరగించిన పండ్లు గింజలు విద్యా సంవత్సరం మొదలవ్వగానే తీసుకుని వచ్చి విద్యా సంస్థలో నాటి ప్రతి విద్యా సంస్థ ఒక నందనవనంగా తీర్చి దిద్దాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫణీంద్ర పావని, ఎం . నాగలక్ష్మి, వేలుపుచర్ల ఉన్నత పాఠశాల హెచ్ ఎమ్ పి. వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థినులు బియ్యం పిండి తో ముగ్గులు వేసారు . ప్రధానంగా చీమలు, పిచ్చుకలు తదితర జీవులకు ఆహారంగా ఈ పిండి ఉపకరిస్తుంది అన్నారు.

## ఏ.ఎస్. రాజా మహిళా కళాశాలలో టీనేజ్ గర్భధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహణ



**విశాఖ మార్చ్ 26(పెన్ పవర్):** విశాఖపట్నం నగరంలోని ఎంవీపీ కాలనీ, ఏ.ఎస్. రాజా మహిళా కళాశాలలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ , చైల్డ్ లైన్ మరియు వన్ స్టాప్ సెంటర్ సంయుక్తంగా టీనేజ్ గర్భధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. హరికృష్ణ మాట్లాడుతూ, టీనేజ్ గర్భధారణ యొక్క భావన, దాని వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు విద్యా పరమైన నష్టాల గురించి విద్యార్థినులకు వివరించారు. చిన్న వయస్సులో తీసుకునే తప్పు నిర్ణయాలు భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని, అందువల్ల విద్యార్థినులు తమ చదువుపై దృష్టి పెట్టి సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

వన్ స్టాప్ సెంటర్ ప్రతినిధి శరణ్య మాట్లాడుతూ, మిషన్ శక్తి పథకం కింద మహిళలకు అందిస్తున్న సేవలు, వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందుబాటులో ఉన్న కౌన్సిలింగ్, న్యాయ సహాయం, వైద్య సహాయం మరియు అత్యవసర సేవల గురించి వివరించారు. ప్రతి విద్యార్థిని ప్రభుత్వ చట్టాలు మరియు పథకాలపై అవగాహన కలిగి ఉండి, అవసరమైనప్పుడు వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

సంరక్షణ అధికారి దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రతి అమ్మాయి ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండి తమ విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానం సంపాదించుకోవాలని, చిన్న చిన్న విషయాలకు ఆకర్షితులవకుండా పెద్ద లక్ష్యాలను ఏర్పరచుకుని మంచి స్థాయికి చేరుకోవాలని మరియు సమాజంలో శక్తివంతమైన మహిళలుగా ఎదగాలని ప్రోత్సహించారు.

చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ అంబేద్కర్ మాట్లాడుతూ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలు మరియు బాలల రక్షణకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి విద్యార్థినులకు వివరించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కాసు గారు టీనేజ్ గర్భధారణపై అవగాహన పోస్టర్ను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ ఫ్యాకల్టీ జి.ఎస్. ప్రసన్న మరియు అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ శ్రీమతి మాధురి సారిణి పాల్గొన్నారు.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో టీనేజ్ గర్భధారణపై అవగాహన పెంపొందించడం, వారి భవిష్యత్తు కోసం విద్య మరియు ఆరోగ్యంపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది.

జిల్లా బాలల పరిరక్షణ యూనిట్
మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ

## క్వారీ ఏర్పాటు చేయకూడదని అధికారులకు ఫిర్యాదు




**పద్మనాభం, పెన్ పవర్, మార్చి 26 :** పద్మనాభం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భద్రయ్యపేట గ్రామా నికి సమీపంలో ఉన్న 294.295.296 సర్వే నెం బర్లలో ఎటువంటి క్వారీలకు అనుమతి ఇవ్వ కూడదని ఆ గ్రామానికి చెందిన కొంతమంది యువకులు గురువారం పద్మనాభం డిప్యూటీ తాసిల్దారు చంద్రశేఖర్ కు ఎంపీడీవో వి నగేష్ కు ఫిర్యాదులు అందజేశారు ఈ ఫిర్యాదుల్లో పూ ర్వం నుండి ఇదే ప్రాంతంలో ఉంటూ జీవనోపాధి సాగించుకుంటున్నామని ఇప్పటికే కొన్ని క్వారీల వల్ల అనేక రకాలు వ్యాధులు వస్తూ ఉండేవని ఇటీవల కాలంలో కిడ్నీ వ్యాధులు కూడా మా గ్రామంలో సంభవించి ఆర్థికంగా ఇబ్బంది పడు తున్నారని ఇప్పటికైనా ఉన్న క్వారీలతోనే ఎన్నో ఇబ్బందులు పడుకునే ఉన్నాము ఇంకా మరో మూడు క్వారీలు మంజూరు చేయటము ప్రభు త్వా నికి సరికాదని ఈ పత్రంలో పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పి అప్పలరాజు ఈ లక్ష్మణ రావు ఏ కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## వేపగుంట భూసేకరణ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు

రైతులతో వి.ఎం.ఆర్డి.ఏ సమన్వయ సమావేశం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 26 :** వేపగుంట గ్రామంలో 1982 సంవత్సరంలో వుడా ప్రస్తుతం వి.ఎం.ఆర్డి.ఏ ద్వారా చేపట్టిన 144 ఎకరాల భూసేకరణకు సంబంధించిన దీర్ఘకాల సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు వి.ఎం.ఆర్డి.ఏ చిల్డ్రన్స్ అరీనాలో వి.ఎం.ఆర్డి.ఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మా ట్లాడుతూ, గత 45 సంవత్సరాలుగా కొనసాగు తున్న ఈ సమస్యను చట్టబద్ధంగా పరిష్కరిం చేందుకు ప్రస్తుత ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో కూడా ఈ అంశం ఉందని పేర్కొన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ, చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను సానుకూలంగా పరిష్కరిం చేందుకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపా రు. రైతులు అందరూ సామరస్యంగా కలిసి తగిన నిర్ణయం తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్, ఐఏఎస్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కోసం ఎదురుచూ స్తున్న ఈ సమస్యను త్వరితగతిన ముగించేం దుకు రైతులు సహకరించాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యా యం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్ర భుత్వం హేతుబద్ధమైన నిర్ణయాలనే తీసుకుం టుందని తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్టేట్ అధికారి దయానిధి, స్థానిక మాజీ కార్పొరేటర్ పల్లా సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

